మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానా, జైలుశిక్ష : ఎసిపి

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 28, ప్రభాతవార్త : మద్యం తాగి వాహనాలు నడిపేవారికి రూ.10 వేలతోపాటు ఆరు నెలల జైలుశిక్ష విధించడం జరుగుతుందని హుస్నాబాద్ ఎసిపి సౌదారపు సదానందం తెలిపారు. మంగళవారం ఎసిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి భారీ జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష నేటి నుండే అమల్లోకి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో మద్యం సేవించి పట్టుబడిన వారి డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, తిరిగి రెండవ సారి పునరావృతమైతే 15 వేల జరిమానా, జైలుశిక్షతో పాటు డబ్బులు కట్టని వారికి, జైలు శిక్ష మరిన్ని రోజులు, నెలలు పెంచడం జరుగుతుందని, ఇందులో ఎంతటి వారు ఉన్నా మినహాయింపు ఉండదదని హెచ్చరించారు.వాహనదారులు, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. తల్లితండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరూ వాహనాలు నడపవద్దని, ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు.

పుణ్యక్షేత్రాల దర్శనానికి అందుబాటులో ఆర్‌టిసి సేవలు

రామచంద్రాపురం, అక్టోబరు 28, ప్రభాతవార్త: కార్తీక మాసాన్ని పురష్కరించుకుని పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు ఆర్టీసి సేవలను సద్వినియోగం చేసుకోవాలని బిహెచ్ఈఎల్ డిపో మేనేజర్ సుధా పేర్కొన్నారు. రామచంద్రాపురం, బిహెచ్ఈఎల్, లింగంపల్లి, పటాన్‌చెరు, చందానగర్ ప్రజలు ఆర్టీసి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధర్మపురి, కొండగట్టు, కోటి లింగాలు, కొమురవెల్లి, మంత్రాలయం, మన్నెంకొండ, కురుమూర్తి, బీచ్పల్లి హనుమాన్ ఆలయం, కాళేశ్వరం, రామప్ప టెంపుల్, భద్రకాళి, వేయి స్థంభాల గుడి, యాదగిరి గుట్ట, స్వర్ణగిరి, పంచరామాలు, అన్నవరం, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, కంచి, అరుణాచలం పుణ్యక్షేత్రాలకు నవంబరు 7వ తారీఖున ప్రత్యేకంగా ఆర్టీసి బస్సులు బయలు దేరుతాయన్నారు. బిహెచ్ఈఎల్ నుంచి రాత్రి 9 గంటలకు బస్సులు బయలు దేరుతాయన్నారు. బిహెచ్ఈఎల్ డిపో నుంచి నిత్యం తిరుపతి, చెన్నై, విశాఖపట్నం, అమలాపురం, కాకినాడ, శైశలం, గుంటూరు, చీరాల, గుడివాడ, తెనాలి, మచిలీపట్నం, విజయవాడ ప్రాంతాలకుసూపర్ లగ్జరీ, రాజధాని, లహరి ఏసి బస్సులు అందుబాటులోఉన్నాయని, టికెట్లను

రైతులకు ఇబ్బందులు కలిగించకుండా ధాన్యం కొనుగోలు చేయాలి : కలెక్టర్ హైమావతి

కొమురవెల్లి, అక్టోబరు 28, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలలో సక్రమంగా ధాన్యం సేకరణ చేయడంతోపాటు రైతులకు ఇబ్బందులు రాకుండా తగు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని మరిముస్త్యాల, గౌరాయిపల్లి గ్రామాలలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తేమ శాతం రాగానే వెంటనే లోడ్ చేసి మిల్లులకు తరలించాలన్నారు. గన్నిబ్యాగ్‌లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, దృష్టి కుండలో తాగునీటి వసతి, అకాల వర్షాల వలన ధాన్యం తడవకుండా టార్పలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వాతావరణశాఖ సూచనల మేరకు అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు వరి కోతలు కొయవద్దన్నారు. చిరిగిపోయిన గన్ని బ్యాగులు పక్కకు పెట్టి మంచి బ్యాగులోనే ధాన్యం నింపాలన్నారు. ధాన్యం వ్యవసాయ క్షేత్రం వద్ద అరబెట్టుకుని తీసుకరావాలన్నారు. కలెక్టర్ వెంట ఎపిఎంలు, సెంటర్ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్...

కొండపాక, అక్టోబరు 28, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి మంగళవారం ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను పరిశీలించారు. అటెండెన్స్, ఓపి రిజిస్టర్ పరిశీలించి 50కి పైగా చూసినట్లు మెడికల్ ఆఫీసర్,సిబ్బందిని ఆమె అభినందించారు. పిహెచ్‌సిలో అన్ని పరికరాల మందులు సమకూర్చుకుని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు.పిహెచ్‌సిలో కొన్ని మైనర్ రిపేర్లు ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ తెలపగా రిపేర్ సంబంధించి అన్ని వెరిఫై చేసి ఇంజనీరింగ్ అధికారులతో ఎస్టిమేట్ వెయ్యాలని డిఎం అండ్ హెచ్ఓకి ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం ప్రాంగణంలోని ఆయుష్ కేంద్రం సేవల గురించి కలెక్టర్ అడిగి వివరాలు తెలుసుకున్నారు.

అవినీతి నిర్మూలనకు కృషి చేయాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

సంగారెడ్డి మున్సిపాలిటీ, అక్టోబరు 28, ప్రభాతవార్త : ఉద్యోగులు, నిజాయితీ, నిస్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో ఆమె పాల్గొని, అధికారులతోకలిసి విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించి, విజిలెన్స్ అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృత్తికి విలువతెచ్చేది నైతికత అని, విధి నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతత, నిజాయితీ విలువలను కాపాడడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి యొక్క బాధ్యత అని అన్నారు. పారదర్శకతతో మంచి పాలన సాధ్యమవుతుందని, సమగ్రతతో సేవలందించడం ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవచ్చని ఆమె సూచించారు.ప్రతి శాఖాధికారి కార్యాలయంలో అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించి సిబ్బందిలో బాధ్యత, సమగ్రత విలువలను పెంపొందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రుత కీర్తి, ఎస్‌పి,రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఆర్‌సీపురం యూనిట్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) మాధురి, సతీష్‌రెడ్డి, డీఎస్‌పి, వివిధ శాఖల అధికారులు,ఆర్‌సీపురం యూనిట్‌కుచెందిన విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి అధునాతనమైన వైద్య పరికరాలను మంజూరు

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 28, ప్రభాతవార్త : సిఎస్ఆర్ నిధుల నుండి హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి కేంద్ర సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్‌సభ్యులు బండి సంజయ్‌కుమార్ అధునాతనమైన వైద్య పరికరాలను మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో భారతీయ జనతాపార్టీ నాయకులు బండి సంజయ్‌కి మంగళవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి అధునాతనమైన పరికరాలను మంజూరు చేయాలని తమ పార్టీ శ్రేణులు కోరగా స్పందించిన ఆయన ఆసుపత్రికి సుమారు 1 కోటిన్నర కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫౌండ్ ద్వారా అధునాతన పరికరాలను మంజూరు చేసి ఈ ప్రాంత పేద ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొని రావటం సంతోషకరమైన విషయమన్నారు. మంజూరైన వాటిలో ఈసీజీ మిషన్, అల్ట్రా సౌండ్, మల్టీ పారామీటర్, ఆటో క్లేవీ, డయాతెరమీ, అనస్థీషియా వర్క్ స్టేషన్, ఫెటల్ మానిటర్, జనరల్ సర్జరీ, ఎమర్జెన్సీ రికవరీ, త్రీ సీట్స్ చైర్స్, ఈ ఎన్ టి హెడ్ లైట్ లాంటి పరికరాలు ఉన్నాయన్నారు. మంజూరైన పరికరాలను హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయా రూంలలో మంగళవారం ఫిట్టింగ్ జరుగుతుండగా వారు ఆసుపత్రిని సందర్శించి పరిశీలించారు. ఈ పరికరాలు అందుబాటులోకి వారం రోజులలో వస్తాయని బిజెపి నాయకులు చెబుతున్నారు.

అధునాతన పరికరాలను ఫిట్టింగ్ చేస్తున్న వైద్య సిబ్బంది

నర్సాపూర్ ఏకో పార్క్ కాటేజీలు ప్రారంభానికి సిద్ధం

నర్సాపూర్ ఏకో పార్క్ ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుంది... మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్‌తో పాటు డీఎఫ్ జోజి తదితరులు

చెరువు నీటిలో ఏర్పాటు చేసిన ఏకో పార్క్ కాటేజీలు

నర్సాపూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త : నర్సాపూర్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ అటవీ ప్రాంతం అర్బన్ పార్క్‌లో ఏర్పాటు చేసిన ఏకో పార్క్ కాటేజీలను త్వరలో ప్రారంభిస్తామని అదేవిధంగా ఈ ఏకోపార్క్ ప్రకృతి ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకుంటుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు.నర్సాపూర్ఎకో పార్క్‌లోని కాటేజీలను రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా త్వరలో ప్రారంభోత్సవానికి అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌తో పాటు డీఎఫ్ జోజితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన ఏకో పార్క్ కాటేజీలను త్వరలో పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ఏకో పార్కు యాత్రికుల సౌకర్యార్థం సుమారు 42 కాటేజీలు పిపిపి మోడ్ లో అటవీశాఖ, ప్రైవేట్ యాజమాన్యం సహకారంతో నిర్మాణాలు పూర్తిచేసి త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ ఏకో పార్కు చూడ చక్కని ప్రాంతంగా విలసిల్లుతూ పర్యాటకుల యాత్రికుల మదిని కట్టిపడేస్తుందన్నారు. పర్యాటకులు యాత్రికులు ప్రకృతి ప్రేమికులు సెలవు దినాల్లో నర్సాపూర్ ఏకో పార్క్ సందర్శించి ఆహ్లాదకరమైన వాతావరణంలో తమ కుటుంబ సభ్యులతో రోజంతా సంతోషంగా గడపడానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ఈ కాటేజీల నిర్మాణాలు ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు. ఈ మేరకు అతి త్వరలో నర్సాపూర్ ఏకో పార్క్ కాటేజీలను అటవీ శాఖ మాత్యులు కొండ సురేఖ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మైపాల్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, అటవీ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: పంచభూతాలు శరీరంలో ఉన్నాయని అవి సరిగా పనిచేయాలంటే సమతుల్యమైన పౌష్టికాహారాన్ని వయసునుబట్టి తీసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమాన్ని మంగళవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలామృతంతో వండిన వంటకాల స్టాళ్లను తిలకించి ఆయా ఆహారాన్ని రుచి చూశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి గర్భంలో ఉన్నప్పుడు తీసుకునే ఆహారం బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదగాలంటే ప్రతి రోజు కొంత సమయం కేటాయించి కౌమార బాలికలు పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు యోగా, వ్యాయామం, నడక చేయాలన్నారు. తల్లులు తప్పకుండా పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం ఇంట్లోనే ఆహారం వండి పెట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా సమతుల్యమైన పోషకాహారం తీసుకోవాలని చెప్పారు. గర్భిణీలు సమతుల్య పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. చైల్డ్ మ్యారేజ్‌పై స్కిట్ ప్రదర్శించిన బాలసదనం బాలలకు, ఊబకాయంపై నిర్వహించిన డ్రాయింగ్ పోటీల విజేతలకు కలెక్టర్ బహుమతులు అందించారు. ఉత్తమ అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లకు, సిబ్బందికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీఅధికారి దేవకిదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, డిఎం అండ్ హెచ్ఓ ధనరాజ్, ప్రిన్సిపల్ సునీత, సీడీపీఓలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వంటకాల రుచి చూస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ మాలతి

తప్పులు పట్టుకోవడమే కాదు... నివారించాలి

చిన్నశంకరంపేట, అక్టోబరు 28,ప్రభాతవార్త: విజిలెన్స్ అంటే తప్పులను పట్టుకోవడమే కాదని, వాటిని నివారించాలని తహసీల్దార్ మాలతి అన్నారు. మంగళవారం విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా తహసీల్దార్ కార్యాలయంలోని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాసేవలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలన్నారు. ప్రభుత్వకార్యాలయాల్లో అవినీతికి తావు లేకుండా ప్రతి ఉద్యోగి విధులను నిర్వహించాలన్నారు. కార్యాలయానికి వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా మెలగాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌లో ట్యూటర్స్‌కు ఆహ్వానం

గజ్వేల్ టౌన్, అక్టోబరు 28 (ప్రభాతవార్త): పట్టణంలోని ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ అనుబంధ హాస్టల్‌లో విద్యార్థులకు గణితం, ఫిజికల్ సైన్స్ ట్యూషన్ చెప్పడానికి ట్యూటర్స్ కావాలని కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు 9912342075 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

రక్తదానం ప్రాణా దానంతో సమానం

అడిషనల్ డిసిపి అడ్మిన్ కుశల్కర్

సిద్దిపేట అర్బన్, అక్టోబరు 28, ప్రభాతవార్త : పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా సేవా కార్యక్రమాల్లో సైతం ముందువరసలో ఉంటారని అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశల్కర్ అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మంగళవారం సీపీ కార్యాలయంలో సీపీ ఆదేశాల మేరకు మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని రక్తదానం చేయడం వలన ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదన్నారు. రక్తదానం ప్రాణా దానంతో సమానమన్నారు. సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ ఉత్సహంగా పాల్గొనాలని సూచించారు. శిబిరంలో పోలీసు అధికారులు, సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్ని రక్తదానం చేశారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

పెద్దశంకరంపేట, అక్టోబరు 28, ప్రభాతవార్త : పెద్దశంకరంపేట మండలం వీరోజిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కిష్టప్పగారి కిషన్(70) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. కిషన్‌కు గుండెపోటు రావడంతో హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించగా మంగళ వారం చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ పార్టీ పటిష్టతకు కృషి చేశారు. ఆయన మృతిపపట్ల నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్లు సంతాపం వ్యక్తం చేశారు. కిషన్ మృతి పార్టీకి తీరనిలోటని బిఆర్ఎస్ నాయకులు, భూపాల్‌రెడ్డి అన్నారు.

దళితుల ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయాలి

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

సిద్దిపేట అర్బన్, అక్టోబరు 28, ప్రభాతవార్త : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజే గవాయిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ధర్మం నాయ్యం ముసుగులో ఎవరైనా చెడు చేస్తే వారికి చట్టాలు వర్తించవాఅని మండిపడ్డారు. సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి గవాయిపైన దాడి చేసిన వ్యక్తిపైన ఇంత వరకు ఎందుకు కేసు నమోదు చేయలేదని ప్రశ్నివచారు. జార్ఖండ్‌లో ఒక జడ్జిపై న్యాయవాది వాగ్వాదం చేస్తే సెమోటోగా కేసు నమోదు చేశారు అలాగే రౌడీ షీటర్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే సుమోటగా మానవ హక్కుల కమిషన్ కేసు నమోదు చేసిందని సీజేపై దాడి చేస్తే కేసు నమోదు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి న్యాయవ్యవస్థలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు అమలుకు నిర్ణయం తీసుకున్నారని గతంలో ఏ ప్రధాన న్యాయమూర్తి చేయని విధంగా అమలు చేశారని ఆ నిర్ణయానికి దాడి ప్రధాన కారణమన్నారు. ప్రధాన న్యాయమూర్తి దళితుడైనందున కేసులు నమోదు చేయడం లేదని అగ్రవర్ణాలై ఉంటే కేసు నమోదు చేసేవారు కాదా అని ప్రశ్నించారు. దళిత ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ నవంబరు 1న దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆత్మగౌరవ ర్యాలీలో ఒక్క దళితులే కాకుండా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముక్కపల్లి రాజు, మల్లిగారి యాదగిరి, పెర్క పర్శరాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రెస్‌క్లబ్‌లో సమీపంలో చెప్పులు కుట్టుకుంటూ జీవనోపాధి పొందుతున్న మోచి వద్దకు వెళ్లి మంద కృష్ణ మాదిగ చెప్పులకు పాలిష్ చేశారు.

చెప్పులకు పాలిష్ చేస్తున్న మంద కృష్ణ మాదిగ

గవ్వలపల్లిలో తడిసిపోయిన ధాన్యం

అకాల వర్షంతో అన్నదాత ఆగమాగం

చిన్నశంకరంపేట, అక్టోబరు 28,ప్రభాతవార్త: ఆకాల వర్షాలు అన్నదాతను ఆగమాగం చేస్తున్నాయి. కష్టపడి పండించిన పంట వర్షార్పణం అవుతుండటంతో రైతులు కన్నీళ్ల పర్యంతమవుతున్నారు. అప్పుడే ఎండ, ఆకస్మత్తుగా వాతావరణ మార్పులు సంభవిస్తుండటంతో ఎమి చేయక రైతులు ఆగమాగమవుతున్నారు. గవ్వలపల్లి వద్ద మంగళవారం ఉదయం రైతులు దాన్యాన్ని తూర్పారా బెట్టగా ఒక్కసారిగా వాన కురవడంతో ధాన్యం మొత్తం తడిసిపోయింది. ఇక రైతులు రోడ్డుపై వరి ధాన్యాన్ని తూర్పారాబెట్టారు. రెండు,మూడు రోజులుగా ధాన్యం ఎండిపోయి కొనుగోలు కేంద్రాలకు తరలిద్దాం అనుకున్న సమయంలో మోధా తూఫాన్ రైతన్నలను ఆగమాగం చేసింది.

సౌదీలో కిష్టంపేట వాసి అనుమానాస్పద మృతి

కొమురవెల్లి, అక్టోబరు 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని కిష్టంపేట గ్రామానికి చెందిన కొయ్యడ ఎల్లయ్య సౌదీలో అనుమానస్పదస్థితిలో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఎల్లయ్య మృతి చెందిన సమాచారం తెలుసుకున్న కుటుంబీకులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. కొయ్యడ ఎల్లయ్య(57) గత ఏడాది ఏప్రిల్‌లో సౌదీకి బతుకు దెరువు కోసం వెళ్లినట్లు తెలిపారు. ఈనెల 25న కుటుంబ సభ్యులతో మాట్లాడిన వ్యక్తి నుంచి తిరిగి మళ్లీ మాట్లాడలేదన్నారు. ఆయన ఫోన్ కోసం ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులకు 27న సాయంత్రం మృతి చెందినట్లు సమాచారం రావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎల్లయ్య మృతదేహం సొంత ఊరికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

గజ్వేల్‌లో వృద్ధుడు హత్య

గజ్వేల్, అక్టోబరు 28 (ప్రభాతవార్త): సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న వృద్ధుడిని దారుణంగా హత్య చేసిన సంఘటన గజ్వేల్ పట్టణంలో చోటుచేసుకుంది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం గజ్వేల్ పట్టణంలోని బీడీ కాలనీకి చెందిన ఆడెపు బాలయ్య(60) గజ్వేల్ పట్టణ శివారులోని విమార్ట్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం విధులకు వెళ్లిన బాలయ్య మంగళవారం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వీమార్ట్ సిబ్బందితో కలిసి పరిసర ప్రాంతంలో వెతకగా సమీపంలోని చెట్లలో విగతజీవిగా కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని వివరాలను సేకరించారు. బాలయ్యతో పాటు సెక్యూరిటీ గార్డులుగా పనిచేసే బీహార్‌కు చెందిన మరో ఇద్దరు పరారీలోఉండగా వారే హత్యచేసి ఉంటారని కుటుంబీకులు అనుమానం వ్యక్తంచేశారు. బాలయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చెరువులో దూకి బ్యాంక్ ఉద్యోగి ఆత్మహత్య

అల్లాదుర్గం, అక్టోబరు 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని రాంపూర్ గ్రామ దుబ్బచెరువులో దూకి బ్యాంక్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం రాత్రి జరిగింది. ఎస్ఐ శంకర్ కథనం ప్రకారం... హైదరాబాద్ గాజులరామారంలో నాగచారి(35) ఓ ప్రైవేటు బ్యాంక్‌లో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడన్నారు. అయ్యప్పస్వామి మాలధారణతో ఉన్న నాగచారి సోమవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లి సాయంత్రం చెరువు వద్దకు చేరుకుని వాహనాన్ని, బ్యాగును, ఐడి కార్డును చెరువు గట్టుపై ఉంచి భార్యతో ఫోన్లో చెరువును చూపించి తనకు జీవితంపై విరక్తి వచ్చిందని, చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సమాచారం అందిస్తూ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడన్నాడు. మంగళవారం అటుగా వెళ్లిన ప్రజలు సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్లతో మృతదేహాన్ని చెరువులో నుంచి బయటకుతీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు.మృతుడి భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు.

నలుగురు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష

గజ్వేల్ టౌన్, అక్టోబరు 28 (ప్రభాతవార్త): మద్యం తాగి వాహనాలు నడిపిన నలుగురికి మూడురోజుల జైలుశిక్షతోపాటు రూ.800 జరిమానా విధించడం జరిగిందని ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు. గజ్వేల్‌లోని పలు ప్రాంతాలలో గత కొన్ని రోజులుగా నిర్వహించిన వాహనాల తనిఖీలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ అంగడి వినోద్, సిరిసిల్ల భరత్, మహమ్మద్ గౌసోపాషా, మహమ్మద్ హజీలను మంగళవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ముందు హాజరుపరచగా విచారణ చేసి శిక్ష విధించినట్లు తెలిపారు.

సిటిజన్స్ క్లబ్‌పై పోలీసుల దాడి

50 మంది పేకాట రాయళ్లు పై కేసు నమోదు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని సిటిజన్స్ క్లబ్‌పై సీపీ విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఎసిపి రవీందర్‌రెడ్డి, టాస్క్‌ఫోర్సు ఎసిపి రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి దాడులు న

ఛట్‌పూజ ఉపవాసదీక్షల ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్, ఎస్పీ దంపతులు

ఛట్‌పూజ ముగింపువేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్, ఎస్పీ దంపతులు

పటాన్‌చెరు, అక్టోబరు 28, ప్రభాతవార్త:
ఉత్తరభారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో సూర్య భగవానుడిని ఆరాధిస్తూ నిర్వహించుకునే ఛట్‌పూజ ఉపవాస దీక్షల ముగింపు కార్యక్రమంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని సాకి చెరువుకట్టపై సూర్యాస్తమయం నుండి ఉపవాసదీక్షలతో ప్రారంభమైన ఛట్‌పూజ కార్యక్రమాలు మంగళవారం ఉదయం సూర్యోదయంతో సూర్య భగవానుడిని ఆరాధిస్తూ ఘనంగా ముగిసాయి. మంగళవారం తెల్లవారుఝామున జరిగిన ముగింపు కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్‌పంకజ్ దంపతులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవంతుని కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఉత్తరభారతీయులందరికీ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు అన్నిటినీ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, గూడెం విక్రమ్‌రెడ్డి, ఉత్తర భారతీయులు పాల్గొన్నారు.

చదువుతోనే విద్యార్థుల జీవితాల్లో వెలుగు

–నారాయణఖేడ్ ఎస్ఐ రాశుల శ్రీశైలం

నారాయణఖేడ్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
చదువుతోనే విద్యార్థుల జీవితాల్లో వెలుగు నిండుతుందని, చిన్ననాటి నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో గురువుల దగ్గర విద్యను నేర్చుకొని, చట్టాలపై అవగాహనను కలిగి ఉండాలని నారాయణఖేడ్ ఎస్ఐ రాశుల శ్రీశైలం తెలిపారు. మంగళవారం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఓ పాఠశాల విద్యార్థులకు పోలీసింగ్ గురించి వివరించారు. పోలీస్‌స్టేషన్‌కు ఎలాంటి కేసులు వస్తాయి, వాటిని తామెలా నమోదు చేస్తామనే వివరాలు ఆయన వారికి వివరించారు. తాము నిత్యం నిర్వహిస్తున్న విధి నిర్వహణ గురించి విద్యార్థులకు తెలిపారు. చట్టాలు, విధులు, షీ టీమ్స్, భరోసా కేంద్రాలు, కమ్యూనికేషన్ సిస్టం, ఫింగర్ ప్రింట్ ఉపయోగాలు, స్పీడ్ లేజర్‌గన్, ట్రాఫిక్ నిబంధనలు తదితరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసులు కేవలం నేరస్థులను పట్టుకోవడానికే కాకుండా సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి చేపట్టేచర్యలను తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులకు అవగాహన

మావినెల్లి రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ దృశ్యం

నాగల్‌గిద్ద, అక్టోబరు 28, ప్రభాతవార్త:
మండల పరిధిలోని మావినెల్లి రైతువేదికలో మంగళవారం పత్తి, మొక్కజొన్న కొనుగోలుపై పిజె టిఎస్ఎయు వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంతోష్, మార్కెటింగ్ అధికారులు, క్లస్టర్ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుని దర్శించుకున్న ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులు



లక్ష్మీనరసింహుని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ కుటుంబసభ్యులు

రామచంద్రాపురం, అక్టోబరు 28, ప్రభాతవార్త:
యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మంగళవారం బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్యే చిన్నమైల్ అంజిరెడ్డి తన కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరకున్న ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్సీ కుటుంబసభ్యులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడి ధర్మపత్ని సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఉచితవైద్య శిబిరం విజయవంతం

రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబరు 28, ప్రభాతవార్త:
రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని (డబుల్ బెడ్ రూమ్) కెసిఆర్ కాలనీలో మంగళవారం ఆర్వీఎం హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. కెసిఆర్ కాలనీ సంఘం అధ్యక్షుడు కట్ట ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈశిబిరానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ సంఘం అధ్యక్షుడు కట్ట ప్రభాకర్ మాట్లాడుతూ కెసిఆర్ కాలనీలో ఆర్వీఎం హాస్పిటల్ వైద్యుల పర్యవేక్షణలో ఈసీజీ, గుండె, కంటి, స్త్రీల వ్యాధులు, నరాల బలహీనత, కీళ్లనొప్పులు, బిపి, షుగర్ తదితర వ్యాధిగ్రస్థులకు తగిన పరీక్షలు చేసి సుమారుగా 300మంది వరకు నిరుపేదరోగులకు వైద్యసలహాలు ఇవ్వడమే కాకుండా ఉచితంగా మందులు పంపిణీచేయడం జరిగిందన్నారు. నిరుపేద రోగుల కోసం ఆర్వీఎం హాస్పిటల్ తరపున వైద్యసేవలు అందించి విజయవంతంగా పూర్తిచేసినందుకు కాలనీవాసులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు, స్థానిక ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ, ఎండి.ఇమ్రాన్, మెక్కొండ పోచయ్య, పెద్ద నర్సింలు, చాంద్‌పాషా, కైరంకొండ చంద్రం, ఎరుకల నర్సింలు, సిద్దు, శివశంకర్, గొంగళ్ళ వెంకన్న, అంజయ్యచారి, ఆర్వీఎం హాస్పిటల్ వైద్యులు రమ్య, వినోద, శ్రేయాస్, లిఖిత, పావన మార్కెటింగ్‌మేనేజర్ మంచినీళ్ల లక్ష్మణ్, ఎగ్జిక్యూటివ్ గణేష్‌రెడ్డి, పవన్‌కళ్యాణ్‌తోపాటు కాలనీమహిళలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కొత్తపల్లి పశువులకు గాలికుంటు టీకాలు

నిజాంపేట్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
నిజాంపేట్ మండలం కొత్తపల్లిలో 200 పశువులకు డా.నేతాజీ గాలికుంటు నివారణ టీకాలు వేశారు. రెండు మూడు నెలలు దాటిన పశువులకు, పొలాల దగ్గరకు తీసుకెళ్లిన పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని రైతులకు సూచించారు. ఆయనతోపాటు ఎల్ఎస్ఎ జానకి రాథోడ్, ఓఎస్ అజ్మత్ అలీ, గోపాలమిత్ర అశోక్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

-ధాన్యం కొనుగోలు చేయకపోవడం దారుణం

నర్సాపూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం పంటలకు రైతులకు గిట్టుబాటు ధర లభించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను హడావుడిగా ప్రారంభించినా ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించకపోవడం దారుణమని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు నర్సాపూర్ మండలంలోని కాజీపేట గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినా కూడా, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాలేదు. కొనుగోలు కేంద్రాన్ని గ్రామంలో ప్రారంభించినందున పంటలు కోతకొచ్చి పండించిన పంటలను ఆ గ్రామ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి రాశులు పోశారు. వారంరోజులు గడుస్తున్నా కొనుగోలు చేయక ధాన్యం కాసులను అలాగే ఉంచారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోయింది. అయితే సోమవారంరాత్రి కురిసిన భారీ వర్షానికి కాజీపేట ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఉంచిన ధాన్యం మొత్తం తడిసి ముద్దయిపోయింది. దీంతో రైతులకు తీవ్రంగా నష్టం కలిగిందని ఆవేదన చెందుతున్నారు. ధాన్యం కుప్పలలో చేరిన నీటిని తొలగిస్తూ, ధాన్యం రాసులపై తాడిపత్రికప్పుతూ రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పలుగ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా కొనుగోలు ప్రక్రియను ప్రారంభించకపోవడంతో కేంద్రాల్లో ఉంచిన రైతుల ధాన్యం తడిసి ముద్దగా తయారై నష్టంకలిగి అధోగతి పాలవుతున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వెంటనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి ఉంటే రైతులకు ఇటువంటి దుస్థితి కలిగేది కాదని పలువురు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కాజీపేట గ్రామరైతులతోపాటు పలువురు రైతులు కోరుతున్నారు. ఈవిషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని తడిసిన ధాన్యాన్నిసైతం కొనుగోలు చేయాలని, వెంటనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని టిఆర్ఎస్‌నాయకులు మదన్మోహన్‌తోపాటు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాజీపేట గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో వర్షంతో తడిసిన ముద్దయిన ధాన్యం రాసులు

మంజీర ఫ్యూచర్ సిటీని సాధించుకుందాం

–బిజెపి నాయకులు

మంజీర ఫ్యూచర్ సిటీ సాధన సమితి దృశ్యం

పుల్‌కల్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
మంజీరానది కారిడార్–5వ ఫ్యూచర్‌సిటీ సాధనకు ఉద్యమం నిర్వహిస్తున్నట్లు బిజెపి నాయకులు పల్వట్ల జగదీశ్వర్‌పాటిల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లింగంపల్లి, వెండికోలు గ్రామాల శివారులో మంజీరానది వద్ద ఫోటోదిగే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌పాటిల్ మాట్లాడుతూ స్థానికంగా ప్రవహిస్తున్న మంజీరానది ఈ ప్రాంత ప్రజలకు జీవనాధారమన్నారు. మంజీరానది తీరప్రాంత అభివృద్ధి, పర్యావరణసంరక్షణ, పర్యాటకరంగంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. మంజీర రివర్ కారిడార్–5వ ఫ్యూచర్‌సిటీ పేరుతో ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్ష, కార్యదర్శులు నీరుడి ప్రవీణ్‌ముదిరాజ్, ప్రవీణ్‌రెడ్డి, నాయకులు గంగా జోగినాథ్, మఠం చంద్రశేఖర్, చంటి ప్రభు, దేవిక, రమేష్, బస్వరాజ్, మహేష్, గాండ్ల శ్రీనివాస్, రాజ్‌కుమార్, చందాపురం ముకుందం ముదిరాజ్, చాకలి రాజు తదితరులు పాల్గొన్నారు.

రామాలయం నిర్మాణం చరిత్రలో నిలిచిపోవాలి

–దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాలారెడ్డి



సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

గుమ్మడిదల అక్టోబరు 28, ప్రభాతవార్త:
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో బ్రహ్మాండంగా నిర్మాణం అవుతున్న రామాలయం దేవాలయం అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఆలయ ప్రహరీగోడ నిర్మాణంకోసం సర్వే చేసి హద్దులను నిర్ణయించారు. ఈసర్వేలో డిజిటల్ సర్వేయర్ భూహద్దులు నిర్ణయించడం జరిగింది. ఆలయంచుట్టూ ఉన్న భూభాగాన్ని సరిగా గుర్తించి, భవిష్యత్తులో ప్రహరీ గోడ నిర్మాణం సక్రమంగా సాగేందుకు అవసరమైన సాంకేతిక వివరాలు సేకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ ముద్దుల బాల్‌రెడ్డి మాట్లాడుతూ భగవంతుడి ఆలయ అభివృద్ధికోసం ప్రతి ఒక్కరూ సహకరించాలి. గుమ్మడిదల మున్సిపాలిటీ దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల ఆంజనేయులు, సంజీవరెడ్డి, రవీందర్‌రెడ్డి, కమిటీ సభ్యులు, స్థానికభక్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ

గజ్వేల్ టౌన్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం కైలాస ప్రభాకర్ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, దూబకుంట ప్రభాకర్, గందె ప్రశాంత్, కైలాస ప్రశాంత్, కాశీనాథ్, సత్యనారాయణ, నోముల మహేందర్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను సన్మానించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్

అల్లోల్ మైనార్టీ కళాశాల విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

జహీరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
మండల పరిధిలోని అల్లోల్ మైనార్టీ గురుకుల కళాశాలలో విద్యను అందుకుని నీట్, ఐఐటి పరీక్షల్లో ప్రతిభచాటి ఎంబిబిఎస్‌లో విద్యను అందుకునేందుకు సీట్లు సాధించిన విద్యార్థులను మంగళవారం హైద్రాబాద్‌లోని బంజారాభవన్‌లో ఎస్సీ, ఎస్టీ మైనారిటీల సంక్షేమశాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ సన్మానించారు. నీట్‌లో ప్రతిభచాటి ఎంబిబిఎస్ విద్యను అందుకునేందుకు అర్హత సాధించిన 9మంది విద్యార్థినులను, 7మంది విద్యార్థులను ఘనంగా సన్మానించి మొమెంటోలు అందించి ల్యాప్‌టాప్‌లను బహూకరించారు. కార్యక్రమంలో టెమరీస్ గౌరవ అధ్యక్షులు ఫహీమ్ ఖురేషి, ప్రభుత్వ సలహాదారులు, మాజీమంత్రి షబ్బీర్ అలీ, టెమరీస్ కార్యదర్శి బి.ఫఫీ ఉల్లా, టెమరీస్ అధికారులు ఆర్ఎల్సీలు, ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు, పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగికి పదవీవిరమణ సహజమే

–డిఈఓ రాధా కిషన్

పదవీవిరమణ పొందిన ధనుంజయ దంపతులను సన్మానిస్తున్న డిఈఓ

అల్లాదుర్గం, అక్టోబరు 28, ప్రభాతవార్త:
ఉపాధ్యాయులుగా, మండల విద్యాధికారిగా ధనుంజయ అందించిన సేవలు అభినందనీయమని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. మండల విద్యాధికారి ధనుంజయ పదవీవిరమణ పొందిన సందర్భంగా మండల పరిధిలోని ముస్లాపూర్ ఫంక్షన్ హాల్‌లో పదవీవిరమణ సన్మానసభను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి డిఈఓ రాధాకిషన్ ముఖ్య అతిథిగా హాజరై ధనుంజయ దంపతులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా డిఈఓ రాధాకిషన్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. తెలంగాణ రాష్ట్ర హెడ్మాస్టర్‌ల సంఘం కోశాధికారి తుకారం, జిల్లా అధ్యక్షులు మధు మోహన్‌లు మాట్లాడుతూ విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన అతి ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, రమేష్, నర్సింలు, ఆయాపార్టీల నాయకులు పాల్గొన్నారు.

పుల్‌కల్ కెజెబివిలో దరఖాస్తుల ఆహ్వానం

పుల్‌కల్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన పుల్‌కల్‌లోని కెజిబివి హాస్టల్‌లో బోధనేతర సిబ్బంది పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఇందిర ఒకప్రకటనలో పేర్కొన్నారు. స్కావెంజర్‌పోస్టును (బాత్‌రూంలు కడగడానికి) ఈనెల29నుంచి నవంబరు 31వ తారీఖువరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈపోస్టుకు 7వతరగతి ఉత్తీర్ణులయినవారు 18సంవత్సరాల నుంచి 45సంవత్సరాల లోపు మహిళలు అర్హులన్నారు. దరఖాస్తులను కెజిబివి వసతిగృహంలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ప్రజాబాటలో విద్యుత్ సమస్యల పరిష్కారం

-విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి
-విద్యుత్ రూరల్ జోన్ సిఈ బాలస్వామి

ప్రజాబాటలో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న సిఈ బాలస్వామి, విద్యుత్ అధికారులు

నర్సాపూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యుత్ ప్రజాబాటలో విద్యుత్ సమస్యలన్నీ పరిష్కరింపబడతాయని అదేవిధంగా వినియోగదారులందరూ విద్యుత్ బిల్లును సకాలంలో చెల్లించాలని విద్యుత్ రూరల్‌జోన్ సిఈ బాలస్వామి అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని పలు కాలనీల్లో విద్యుత్ ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించి నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ, పెద్దమ్మకాలనీలో విద్యుత్ ఉన్నతాధికారులు పర్యటించి విద్యుత్ సమస్యలను పరిశీలించారు. ఈసందర్భంగా ఈకాలనీలో లో–వోల్టేజ్ సమస్యలను డ్యామేజ్‌డ్ కండక్టర్‌లను పరిశీలించారు. విద్యుత్ వినియోగదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈసందర్భంగా రూరల్ జోన్ సిఈ బాలస్వామి మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్‌కాలనీ, పెద్దమ్మకాలనీలోగల లో–వోల్టేజ్ సమస్య పరిష్కారానికై అదేవిధంగా డ్యామేజ్‌డ్ కండక్టర్‌లను సరిచేయడానికి బడ్జెట్ ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు. ప్రజాబాటలో గుర్తించిన విద్యుత్ సమస్యలను రానున్న వేసవికాలం వరకు పరిష్కరిస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రజలు విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా విద్యుత్ అధికారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. అంతేగాక వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించాలని తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులు, ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని సిఈ బాలస్వామి అన్నారు. కార్యక్రమంలో రూరల్ జోన్ సిఈ బాలస్వామి, ఎస్ఈ నారాయణనాయక్, డిఈ బాష, ఎడిఈ రమణారెడ్డి, ఎఈ రామ్మూర్తి విద్యుత్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన ఎమ్మెల్సీ

రామచంద్రాపురం, అక్టోబరు 28, ప్రభాతవార్త:
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన చాకలి వెంకటేష్ అనారోగ్యానికి గురికావడంతో కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుకునేందుకు బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డిలు చాకలి వెంకటేష్‌కు 22వేల5వందల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ పేదప్రజలకు కలకాలం అండుబాటులో ఉంటామన్నారు.

మాజీమంత్రి హరీష్‌రావు తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



పార్థివదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
తిరిగిరాని లోకాలకు చేరిపోయిన మాజీమంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తండ్రి సత్యనారాయణకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, బిఆర్ఎస్‌నేతలు నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొని కన్నీటివీడ్కోలు పలికారు. హరీష్‌రావు తండ్రి మృతి చెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ బిఆర్ఎస్ నాయకులతో హైద్రాబాద్‌లోని హరీష్‌రావు నివాసానికి చేరుకుని సత్యనారాయణ పార్థివదేహానికి నివాళులు అర్పించి హరీష్‌రావుకు, కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించారు. అంత్యక్రియల్లో జహీరాబాద్, ఝరాసంగం, మొగుడంపల్లి, కోహీర్ మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, సంజీవరెడ్డి, నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామకృష్ణ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు అల్లాడి నర్సింలు, తంజిం, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం, నాయకులు నామ రవికిరణ్, యాకూబ్, మమోహియుద్దీన్, బండి మోహన్, రవికిరణ్, మిథున్‌రాజ్, మూర్తుజా పాల్గొన్నారు.

–అంత్యక్రియల్లో పాల్గొన్న నరోత్తం...
మాజీమంత్రి హరీష్‌రావు తండ్రి సత్యనారాయణ అంత్యక్రియల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం పాల్గొని కన్నీటివీడ్కోలు పలికారు. టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ ఎండి తన్వీర్ సత్యనారాయణ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి హరీష్‌రావుకు సానుభూతి ప్రకటించారు.

నివాళులు అర్పించిన కార్పొరేటర్ దంపతులు

నివాళులు అర్పిస్తున్న కార్పొరేట్ సింధు దంపతులు

రామచంద్రాపురం, అక్టోబరు 28, ప్రభాతవార్త:
మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ అనంతలోకాలకు చేరిపోవడంతో పటాన్‌చెరు నియోజకవర్గ కో–ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి, భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డిలు నివాళులర్పించి హరీష్‌రావుకు సానుభూతి ప్రకటించారు. అంత్యక్రియల్లో పాల్గొని కన్నీటివీడ్కోలు పలికారు.

మాజీమంత్రి తండ్రి మృతికి సంతాపం

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతి పట్ల ప్రముఖ సామాజిక సేవకుడు కాపర్తి సాగర్ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు. సత్యనారాయణ సాదాసీదా జీవనశైలి, సాత్విక స్వభావం, ప్రజల పట్ల ఉన్న మమకారంతో అందరి హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచారని ఆయన అన్నారు. హరీష్‌రావు రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించడంలో తండ్రి సత్యనారాయణ ప్రోత్సాహం, విలువలు, కృషి ముఖ్యపాత్ర పోషించాయని గుర్తుచేశారు. సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, హరీష్‌రావు కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో కుటుంబానికి ధైర్యం, ఓర్పు ప్రసాదించమని దేవుడిని కోరుకున్నారు.

సత్యనారాయణరావుకు నివాళులర్పించిన ప్రతాప్‌రెడ్డి

సత్యనారాయణరావు పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
రాష్ట్ర మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్‌పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మంగళవారం హైద్రాబాద్‌లోని వారి నివాసంలో సత్యనారాయణరావు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు తండ్రి సత్యనారాయణ మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లోగల ఆయన నివాసంలో ఉన్న హరీష్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ భౌతికకాయానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి నివాళులర్పించారు, అనంతరం కుటుంబసభ్యులను కలిసి పరామర్శించి తమ సంతాపం వ్యక్తంచేశారు. ఆమెవెంట రాష్ట్ర మహిళా ప్రతినిధులు ఉన్నారు. నర్సాపూర్ మాజీ మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ సైతం హరీష్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ భౌతిక కాయానికి నివాళులర్పించి, తమ ప్రగాఢ సంతాపం వ్యక్తంచేశారు.



జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న దృశ్యం

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

సిద్దిపేట అర్బన్, అక్టోబరు 28, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజ హోటల్ జరిగిన కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు పన్యాల డాక్టర్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ పాల లక్ష్మణ్‌గౌడ్, స్వామితో పాటు 20 మంది కార్యకర్తలు ఆ పార్టీకి రాం రాం చెప్పి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా సర్కారు ముందుకు సాగుతుందన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు పన్యాల డాక్టర్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో తాళం నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సైక్లింగ్ పోటీలో విద్యార్థులకు బంగారుపతకం

విద్యార్థులను సత్కరిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 28, ప్రభాతవార్త : సిద్దిపేటలో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలో హుస్నాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు నీలి జస్వంత్, బళ్ల నిఖిల్, ఎన్ రఘు వంశి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలను సాధించారు. ఈ నేపథ్యంలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ చెన్నూరి గంగాధర్‌తోపాటు అధ్యాపకులు మంగళవారం శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే కాలంలో రాష్ట్రస్థాయిలో సైతం ప్రతిభ కనపరిచి బంగారు పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థినికి సత్కారం

విద్యార్థిని అభినందిస్తున్న ఎంఈవో రంగనాయక్

అక్కన్నపేట, అక్టోబరు 28, ప్రభాతవార్త : మండలంలోని ధర్మారం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి పెండ్లి మనస్విని కరీంనగర్ జిల్లా మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించడంపట్ల ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్ల గట్ల వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మండల విద్యాశాఖ అధికారి రంగనాయక్ విద్యార్థి మనస్వినిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో ఎనుగుల నాగరాజు, ఏడబ్యూటి పద్మ, వివో లతతో పాటు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

మహాలింగేశ్వర ఆలయానికి రూ. 1 లక్ష 116 విరాళం

దాతలను సత్కరిస్తున్న ఆలయ కమిటి సభ్యులు

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 28, ప్రభాతవార్త : మండలంలోని పంధిల్ల గ్రామంలోగల శ్రీమహాలింగేశ్వరస్వామి ఆలయ పునర్‌నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన అలుమల్ల పుష్పలత మల్లారెడ్డి దంపతులు మంగళవారం రూ 1లక్ష 116 రూపాయలు విరాళంగా అందజేసినట్లు ఆ గ్రామ తాజామాజీ సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీర్తిశేషులు అలుమల్ల మనెమ్మ వెంకట్‌రెడ్డి గార్ల జ్ఞాపకార్థం వారి చిన్నకుమారుడు విరాళం అందించడం జరిగిందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి ఎవరైనా సహకరించే దాతలు ముందుకు రావాలన్నారు. అనంతరం విరాళం అందజేసిన దంపతులను రమేష్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి అభినందించారు.

దామరకుంటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మర్కుక్, అక్టోబరు 28 (ప్రభాతవార్త): ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని మర్కుక్ తహసీల్దార్ సరిత తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని దామరకుంటలో ములుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ సరిత వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి ఏఎంసి డైరెక్టర్లు పత్తి నర్సింలు, ర్యాకం యాదగిరి, గుండా శంకర్, నాయకులు జితేందర్‌రెడ్డి, కృష్ణ, ప్రభు, కుమార్, బాలరాజు, బాలనరసింహులు, మల్లేశం, నందు, ఆంజనేయులు, కుమార్, రాజు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ సరిత

గీత కార్మికులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

చేర్యాల, అక్టోబరు 28, ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో కల్లు గీత కార్మికులకు ఎన్నో హామీలు ఇచ్చి ఇంతవరకు ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో కోహెడ కొమురయ్యగౌడ్ అధ్యక్షతన జరగగా బూడిద గోపి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రికి, మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. అనేకసార్లు ఎక్సిగ్రేషియా బాధితులే స్వయంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరాహార దీక్షలు చేసినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదన్నారు. శాశ్వత వికలాంగులైతే కుటుంబం మొత్తం రోడ్డున పడతాకరి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి, నీరా, తాటి, ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతీ, యువకులకు ఉపాధి కలిగించే ఆలోచన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలన్నారు. అలాగే చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల చొప్పున భూమి ఇచ్చి,హైబ్రిడ్ తాటి,ఈత వనాలు పెంచే విధంగా చూడాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు కోహెడ కొమురయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు అనగొని నర్సింలు, ఆకుల కనకయ్య, పోతు గంటి లింగం, కోల సత్తయ్య, రావుల కమలాకర్, గుడాల గణేష్, పచ్చిమడ్ల రాములు, తాళ్లపల్లి రాజు, గణబోయిన నర్సింలు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ హన్మన్లకాడి నవీన్, పవన్, మంతపురి శ్రీకాంత్, పొన్నం రాజు,యూత్ అధ్యక్షులు ఆకుల ప్రదీప్, నాచగిని శ్రీనివాస్, చెప్యాల శ్రీనివాస్, కత్తి మల్లేశం, బూడిద చందు, పొన్నం వెంకటయ్య, నరిగొప్పుల లింగం, సుంకరి రమేష్, మంతపురి నర్సయ్య, బయ్యారం శ్రీనివాస్, నాగపురి రవీందర్, తాళ్లపల్లి నరేందర్, గుడాల రాజయ్య,బండి బాలయ్య, కృష్ణమూర్తి, కొయ్యడ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి

మాట్లాడుతున్న బూడిద గోపి

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు

ర్యాలీని జయప్రదం చేద్దాం

చిన్నకోడూరు, అక్టోబరు 28, ప్రభాతవార్త : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లో నవంబరు 1న జరిగే దళితుల ఆత్మగౌరవ ర్యాలీని జయప్రదం చేద్దామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రామునిపట్ల గ్రామంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ర్యాలీలో దళితులతోపాటు అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మల్లిగారి యాదగిరి, పెర్క పర్శరాములు, జేరిపోతుల లక్ష్మణ్, మైస రాములు, ముంద్రాతి కృష్ణ, గాజుల రవి, హరీష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి

మాట్లాడుతున్న తూప్రాన్ ఆర్డిఓ జయచంద్రరెడ్డి

వెల్దుర్తి, అక్టోబరు 28, ప్రభాతవార్త : మండల కేంద్రమైన మాసాయిపేటలో రైతువేదికలో తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి అధికారులతో సమీక్షసమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల సూచన ఉండడంతో రైతులు ధాన్యం మార్పిడిని వాయిదా వేసుకోవాలన్నారు. ఇంతకుముందే నూర్పిడి చేసిన రైతులు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ధాన్యం తూకాన్ని వర్షాలు తగ్గేవరకు వాయిదా వేయాలని సూచించారు. ధాన్యాన్ని రైతులు మధ్యదళారులకు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని ఆయన తెలిపారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డిఓ జయచంద్రారెడ్డి సూచించారు. సమావేశంలో మాసాపేట తహసీల్దార్ జ్ఞానజ్యోతి. ఎంపీడీవో విగ్నేశ్వర్, ఏవో కవిత, ఐకెపి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఈపీఓలు, వివోలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నర్సాపూర్, అక్టోబరు 28,ప్రభాతవార్త:

అప్పులబాధతో ఒక వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సాపూర్‌లో జరిగింది. ఎస్సై రంజిత్ కుమార్‌రెడ్డి కథనం ప్రకారం... నర్సాపూర్‌లోని ఎన్జీవోస్ కాలనీలో నివాసముంటున్న సయ్యద్ ఆరిఫ్(48) డ్రైవర్ పనిచేసుకుంటూ జీవనం సాగి స్తున్నాడు. మూడు నెలల క్రితం బైక్‌పై నుంచి పడడంతో కాలుకు గాయాల య్యాయి. దీంతో ఎక్కడా పని లేకుండా ఇంట్లోనే ఉంటున్నాడు. దీంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపం చెంది నర్సాపూర్ అడవి ప్రాం తంలోకి అతని రెండో కొడుకుతో వెళ్లి పురుగుల మందు ను తాగాడు. తాగిన మందు రెండో కొడుకు కూడా తాగడని తెలిపారు. ఈ సమాచారం కుటుంబ సభ్యులకు తెలియజేయగా వెంటనే వారు వెళ్లి అపస్మారక స్థితిలో ఉన్నవారిని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్త తరలించారు. అక్కడి డాక్టర్లు ప్రథమ చికిత్స చేసిన అనంతరం సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో హైదరాబాదులో ఉస్మానియా ఆసుపత్రికి తరలించి నట్లు తెలిపారు. ఈ క్రమంలో సయ్యద్ ఆరిఫ్ చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. అయితే రెండవ కుమారుడు ఉస్మానియా ఆసుపత్రిలో చికత్స పొందుతున్నట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ కుమార్ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ మాలతి

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

తహసీల్దార్ మాలతి

చిన్నశంకరంపేట, అక్టోబర్ 28,ప్రభాతవార్త: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తహసీల్దార్ మాలతి సూచించారు. మంగళవారం మండల పరిధి జంగరాయి,గవ్వలపల్లి చౌరస్తాలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆమె వెంట ఆర్ఐ రాజులు ఉన్నారు.

పెద్దాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

అదనపు కలెక్టర్ నగేష్‌కు రైతుల వినతి

వెల్దుర్తి, అక్టోబరు 28, ప్రభాతవార్త : మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ తరలిన రైతులు అదనపు కలెక్టర్ నగేష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. పెద్దాపూర్ గ్రామంలో గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఉండేదని అలాంటిది ప్రస్తుతం ఇప్పటి వరకు ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక పోవడంతో రైతులు తీరు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమ గ్రామంలో వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతుల డిమాండ్ చేశారు.

ఘనంగా అష్టలక్ష్మి మహా సుదర్శనయాగం

నారాయణఖేడ్, అక్టోబరు 28 ప్రభాతవార్త: పట్టణంలోని జంట గ్రామమైన మంగళపేట్ ఫంక్షన్ హాల్‌లో లలిత వైభవం ట్రస్ట్ మూడవ వార్షికోత్సవం పురస్కరించుకొని జ్యోతిష్కుడు మలమంచి మోహన్‌జ్యోషి ఆధ్వర్యంలో మహా సుదర్శన యాగం,అష్ట లక్ష్మియాగం, లలితా సహస్రనామంతో పాటు 154 సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు అష్టలక్ష్మి భక్తులు నృత్యాలుచేపడుతూ అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు మలమంచి మోహన్ జ్యోషి మాట్లాడుతూ లోకకళ్యాణార్థం అమ్మవారి అనుగ్రహంతో, భక్తుల సహాయ సహకారంతో మూడు సంవత్సరాల నుండి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పురోహితులు మనోజ్ జ్యోషి, చంద్రశేఖర్,చిన్ని మదుకర్ పంతులు, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి, జైరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ సతీమణి ఉమా షెట్కార్, ఎమ్మెల్యే సతీమణి అనుపమ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్,అశేష భక్తులు,ట్రస్ట్ బాధ్యులు,లలితాంబిక సేవకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని పూజలు, వ్రతాలు చేసినా మానవత్వం ప్రధానం

లక్ష దీపోత్సవంలో రాంపూర్ ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామీ

నారాయణఖేడ్, అక్టోబరు 28 ప్రభాతవార్త : ఎన్ని పూజలు, వ్రతాలు చేసిన మానవత్వమే ప్రధానమని రాంపూర్ ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి అన్నారు. లలితాదేవి వైభవం ట్రస్టు తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వ్యవస్థాపకులు మలమంచి మోహన్ జ్యోషి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నారాయణఖేడ్ పట్టణంలోని తహసీల్ ముదానంలో నిర్వహించిన శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మివెంకటేశ్వర స్వామి కల్యాణంతో పాటు లక్ష దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కార్తీక మాసం హరిహరులకు ప్రీతి అన్నారు. ఈ మాసంలో అనేక విశిష్ట కార్యక్రమాలు చేసుకోవడం సనాతన ధర్మంలో ప్రధాన ఘట్టం అన్నారు. ప్రధానంగా చేసిన పాపాలు పోగొట్టుకోవడం, పునర్జన్మ రాకుండా చూసుకోవడం, మానవుని ప్రధాన ధర్మం అన్నారు. అందువల్ల అనేక రకాల వ్రతాలు, పూజలు చేస్తామని, ఎన్ని వ్రతాలు, పూజలు చేసిన మానవత్వం లేకుంటే వృథా అన్నారు. మానవుని ప్రధాన ధర్మం పెద్దలను గౌరవించడం, అన్ని జీవులను బ్రతకనివ్వడం వీటిని అనుసరించి జీవించడమే ధర్మం అన్నారు. ధర్మం యొక్క సారం ప్రధానంగా అపకారికి కూడా ఉపకారం చేయరాదని, ఇది గొప్ప తత్వం అని, స్వార్థం లేకుండా ప్రేమతో ఉండడం అలవర్చుకోవాలని, ప్రేమతో మాట్లాడడమే ప్రధాన మంత్రం అవుతుందని, అందువల్ల ప్రధానంగా ప్రతి ఒక్కరూ ప్రేమ తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రాం మహారాజ్, అంతర్గాం పీఠాధిపతి కరణ్ గజేంద్ర భారతి మహారాజ్, సత్యనారాయణ స్వామి ఆలయ వ్యవస్థాపకులు చిన్ని మధుకర్, గుడి చం ద్రశేఖర్, పలువురు అర్చకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మహాప్రసాదాన్ని అందించారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జీ రవీందర్‌గౌడ్

హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 28, ప్రభాతవార్త

నవంబరు 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో బిసిలకుఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఎస్‌పి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు ప్రజలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకివస్తే బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా అమలుచేయకుండా మోసం చేసిందని, బిజెపి అసెంబ్లీలో బిసి రిజర్వేషన్ బిల్లుకు మద్దతిచ్చి, ముస్లింల పేరుతో జర్వేషన్లకు మద్దతు ఇవ్వకుండా, ప్రధానమంత్రి మోడీని ఒప్పించకుండా రాష్ట్రంలో ఉన్న ఎనిమిది మంది బిజెపి ఎంపీలు బీసీలను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ బిసిలపట్ల చిత్తశుద్ధి లేని పార్టీగా మారిందని, గతంలో భారతదేశంలో బిసిలకు 27 శాతం రిజర్వేషన్లు రావడానికి కాన్సిరాం పోరాటంవల్లే వచ్చిందని గుర్తు చేశారు. బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే బిఎస్పి ద్వారా మాత్రమే జరుగుతుందన్నారు. నిర్వహించే ధర్నాలో బిసిలతో పాటు ఇతరకులు సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

అంబేద్కర్ చౌరస్తాలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బిఎస్‌పి నాయకులు

పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తాం

వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్

సిద్దిపేట రూరల్, అక్టోబరు 28, ప్రభాతవార్త : వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సరస్వతి పథకం కింద పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం, ఉపాధి పథకం కింద పేదలకు చిరు వ్యాపారం చేసుకోవడానికి వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేటకు చెందిన ఉప్పల భాగ్యలక్ష్మి గతంలో మృతి చెందగా భర్త ఉప్పల బాలయ్యకు బుధవారం వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ వాసవీ కుటుంబ సురక్ష పథకం కింద వచ్చిన రూ.60,750 చెక్కును మానేపల్లి రామరావుతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో పేదల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

గోపు ఇన్నారెడ్డికి జాతీయ స్థాయి అవార్డు

వైజాగ్ ఎంపి భరత్ నుంచి అవార్డు అందుకుంటున్న ఇన్నారెడ్డి

గజ్వేల్, అక్టోబరు 28 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డికి జాతీయస్థాయి ఎడ్యు ఐకాన్-2025 అవార్డు దక్కింది. విశాఖపట్నంలోని హోటల్ మారియట్‌లో స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ మరియు నేషనల్ ఇండిపెండెట్స్ స్కూల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వైజాగ్ ఎంపి భరత్ చేతులమీదుగా సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి జాతీయ స్థాయి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఇన్నారెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయి అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ అవార్డుతో మరింత బాధ్యతను పెంచిందని, రాబోయే రోజుల్లో విద్యార్థుల అభివృద్ధికి మరెన్నో కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసి డైరెక్టర్లు

జగదేవ్‌పూర్, అక్టోబరు 28 (ప్రభాతవార్త): మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ శివారులో శ్రీరామాంజనేయ పత్తి మిల్లులో సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సముద్రాల హరినాథ్, మహంకాళి శ్రీనివాస్, బూర్గుపల్లి కరుణాకర్, ఉప్పల శ్రీనివాస్, నర్సాగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను దళారులకు అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరను పొందాలంటే సిసిఐ కొనుగోలుకేంద్రానికి పత్తిని తగిన నాణ్యత ప్రమాణాలతో తీసుకువచ్చి విక్రయించాలన్నారు. పత్తి రైతులు పత్తిని సిసిఐ కేంద్రాలలో విక్రయించాలంటే ముందుగా కపాస్ కిసాన్ మొబైల్ ఆప్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకొని స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి తాజా మాజీ ఎంపిటిసి కె.మహేష్, సిసిఐ సిపివో దుర్గాప్రసాద్, అసిస్టెంట్ సిపివో శ్రీధర్, గజ్వేల్ ఏఎంసి కార్యదర్శి జాన్‌వెస్లీ, సూపరింటెండెంట్ మహిపాల్, ఏఎంసి డైరెక్టర్లు నర్సింహారెడ్డి, భానుప్రియ, కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు గుబ్బ శ్రీనివాసరావు, గాలిరెడ్డి, పాషా, మచ్చ బిక్షపతి, రైతులు పాల్గొన్నారు.

రైతు నేస్తంతో రైతుల సందేహాలకు పరిష్కారం : ఎవో

రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ఏఓ వసంతరావు, రైతులు

జగదేవ్‌పూర్, అక్టోబరు 28 (ప్రభాతవార్త): రైతు నేస్తం కార్యక్రమంలో రైతుల సందేహాలను పరిష్కారం చేసుకోవచ్చని మండల వ్యవసాయాధికారి యు.వసంతరావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకెళ్ళారు. రైతునేస్తం కార్యక్రమంలో పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లలో వచ్చే సమస్యలను వివరిస్తూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున పత్తి మార్కెటింగ్ చేసేటప్పుడు 8 నుండి 12 శాతం తేమ ఉండాలనే నిబంధనను ఎత్తివేయాలని రైతులు కోరినట్లు తెలిపారు. రైతుల సమస్యలకు మార్కెటింగ్ సంచాలకురాలు లక్ష్మిబాయి, మొక్కజొన్న కొనుగోలులో వచ్చే సమస్యలకు మార్క్‌ఫెడ్ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్‌లు రైతులకు సమాధానాలు తెలిపారు. కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి జాన్‌వెస్లీ, వ్యవసాయ విస్తరణాధికారులు ఖలీల్, సమత, శరణ్య, సాయిప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

కార్తీకదీపోత్సవ పత్రిక ఆవిష్కరణ...

నారాయణఖేడ్, అక్టోబరు 28 ప్రభాతవార్త : పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలోగల శ్రీభక్త మార్కండే ఆలయంలో నవంబర్ 10 కార్తీక మాసం మూడవ సోమవారం నిర్వహించనున్న కార్తీకదీపోత్సవం, తులసీ దామోదర, శివపార్వతుల కళ్యాణ మహోత్సవ పత్రికను రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి, బ్రహ

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎఓ

పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

చిలిపిచెడ్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
జగ్గంపేట గ్రామ ఐకెపి పిపిసి సెంటర్‌ను ఎవో రాజశేఖర్ సందర్శించడం జరిగింది. ఈసందర్భంగా ఎఓ మాట్లాడుతూ అకాలవర్షానికి తడిసిన ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుకోవాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా తడిసిన వడ్లు మొలకెత్తకుండా 50గ్రా. ఉప్పు లీటరు నీటికి(5శాతం ఉప్పు ద్రావణం) కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా 2,3 రోజులు వర్షాలు ఉన్నందున రైతులు వరికోత తాత్కాలికంగా ఆపివేయాలని సూచించారు. రైతులు దళారులచేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్లోనే ధాన్యం అమ్మాలని సూచించారు. ధాన్యంలో తేమ 17శాతం మించి ఉండరాదని, ధాన్యం ఆరిన తర్వాత తాళ్ళు, మట్టి పెళ్లలు లేకుండా నాణ్యమైన విత్తనాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎఈఓ అనిత, సెంటర్ ఇన్చార్జి అశోక్, రైతులు మాణిక్యంరెడ్డి, సాయిలు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్లో రికార్డులను పరిశీలించిన సిఐ

రికార్డులు పరిశీలిస్తున్న సిఐ జాన్‌రెడ్డి

చిలిపిచెడ్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
చిలిపిచెడ్ పోలీస్‌స్టేషన్లలో మంగళవారం నర్సాపూర్ సిఐ జాన్‌రెడ్డి ఆకస్మికంగా పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేశారు. పోలీస్‌స్టేషన్లో ఉన్న రికార్డులను పరిశీలించారు. చిన్నచిన్న తగాదాల కేసులలో పురోగతి సాధించాలని తెలిపారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారిపట్ల ప్రేమ, ఆదరభిమానాలతో ఆసమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకొని సమస్యలను పరిష్కరించాలని ఎస్ఐ నర్సింలు సూచించారు. పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించి పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలకు సత్వరమే పరిష్కారం చేకూర్చాలని ఎస్సై నర్సింలుకు సిఐ జాన్‌రెడ్డి సూచించారు.

వరి కొనుగోలు సెంటర్ ప్రారంభం

నిజాంపేట్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
నిజాంపేట మండలం నాగధర్ గ్రామంలో రైతువేదిక దగ్గర కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోలీ రాములు మంగళవారం వరి కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు. కాంటకు పూజచేసి వారు మాట్లాడుతూ, అధికవర్షాలు కురుస్తున్నందున రైతులు వరికోతలు కోయకుండా వాయిదా వేసుకోవాలని సూచించారు. వర్షం తగ్గినవెంటనే వడ్ల కొనుగోలు ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ విఠల్ రెడ్డి, వంశీ, దుద్దల మచ్చేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

వరిపంట చిరుసంచుల రకాలను పరిశీలించిన తెలంగాణ రైతువిజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు

పంటను పరిశీలిస్తున్న రైతు విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు

చిలిపిచెడ్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
మండలంలోని ఫైజాబాద్, చండూరు గ్రామంలో తెలంగాణ రైతువిజ్ఞాన కేంద్రం(ఏరువాకకేంద్రం) శాస్త్రవేత్తలు డా.ఎ.నిర్మల, డా.కె.అరుణ వ్యవసాయ పంటపొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త మాట్లాడుతూ ముఖ్యంగా వరిపంటలో ప్రస్తుతం చిరుసంచుల ప్రయోగదశలో ఉన్న వరంగల్ పరిశోధన స్థానం నుండి వరంగల్1380 అనే మిక్కిలి మధ్యస్థగింజ, మధ్యస్థవరి రకం పరిశీలించారు. ఈరకం మధ్యస్థంగా 135 రోజుల కాలములో కోతకు వస్తుంది. ఈరకం వానాకాలానికి అనువైన రకం అని తెలిపారు. కెపిఎస్.10642 అనేరకం కూడా సన్నగింజ రకం. ఈ రకం 125 రోజులలో కోతకివస్తుంది అని తెలిపారు. ఆర్ఎన్ఆర్‌హెచ్235 అనేరకం పంటను పరిశీలించారు. టమాటాపంటలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించడం జరిగింది. కార్యక్రమంలో రైతు చంద్రశేఖర్, బాలరాజు, విక్రంరెడ్డి, యంగ్ ప్రొఫెషనల్ వైపి1 కె.ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

-ర్యాలీలో పాల్గొన్న డిఎస్‌పి సైదానాయక్

క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

జహీరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని జహీరాబాద్ డివిజన్ పరిధిలో గత వారంరోజులుగా పోలీసు సంస్మరణ వారోత్సవాలను నిర్వహిస్తూ వస్తున్నారు. వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జహీరాబాద్ పట్టణంలో డిఎస్‌పి సైదానాయక్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సోమవారం మండలస్థాయిలో వాలీబాల్‌పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేశారు. రాత్రి పట్టణంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ శివలింగం, ఎస్ఐ కె. వినయ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు టీకాలు విధిగా వేయించాలి

-పశువైద్యాధికారిణి జెస్సీ క్రాంతి

సిర్గాపూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
పశువులు ఆరోగ్యంగా ఉండేందుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను విధిగా వేయించాలని పశువైద్యాధికారిణి జెస్సీ క్రాంతి అన్నారు. మంగళవారం మండలపరిధిలోని పటేల్‌తండా, గైరాన్‌తండాలలో పశువైద్య శిబిరాలను ఏర్పాటుచేసి పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈసందర్భంగా డాక్టర్ జెస్సీ క్రాంతి మాట్లాడుతూ ఆయా తండాల్లో 146 ఆవులకు, గేదెలకు, దూడలకు టీకాలు వేశామన్నారు. ఆయా తండాల్లోని పశుపోషకులు జీవనోపాధి నిమిత్తం వలస వెళ్లే అవకాశాలు ఉన్నందున ముందరగా తండాల్లో పశువైద్య శిబిరాలు ఏర్పాటుచేశామన్నారు.

నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్

-మెదక్ జిల్లా డిఎస్పీ ప్రసన్నకుమార్

మాట్లాడుతున్న మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్

టేక్మాల్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణ చేస్తూ నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్ చేస్తున్నమని మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు. మంగళవారం టేక్మాల్ మండలపరిధిలోని పల్వంచగ్రామంలో తెల్లవారుఝామున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీవెళ్లి వాహనా లను, వాటికి సంబంధించిన పత్రాలను తనిఖీ చేశారు. గ్రామంలో అక్రమ వాహనాలు, అనుమా నాస్పద వ్యక్తులు ఎవరైనా ఉన్నారా? అనేవిషయా లను ఆరాతీశారు. అనంతరం డిఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ప్రజలభద్రత మా మొదటి కర్తవ్యమని, కార్డన్ సెర్చ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను గుర్తించి నేరాలను అరి కట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కదలి కలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. డ్రగ్స్, మత్తుపదార్థాల సరఫరా వంటి నేరాలపై కట్టుదిట్టమైన నిఘా ఉందన్నారు. ప్రజల్లో పోలీస్‌పై విశ్వాసం పెంపొం దించి, గ్రామాల్లో ప్రశాంతత, భద్రతావాతావరణం నెలకొల్పుతామని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతంకలిగించే వారిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం పోలీసుశాఖ నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో అల్లాదుర్గం సిఐ రేణుకారెడ్డి, ఎస్సై రాజేష్, పోలీసుసిబ్బంది ఉన్నారు.

రామచంద్రారెడ్డినగర్‌లో బస్తీదర్శన్

రామచంద్రారెడ్డినగర్‌లో బస్తీదర్శన్‌లో పాల్గొన్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, అక్టోబరు 28, ప్రభాతవార్త:
రామచంద్రాపురం డివిజన్‌పరిధిలోని రామచంద్రారెడ్డినగర్ కాలనీలో మంగళవారం బస్తీదర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్తీదర్శన్‌లో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులతోకలిసి కాలనీలో కలియతిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ కాలనీవాసులు విద్యుత్‌పరంగా సమస్యలకు గురికాకుండా విద్యుత్ అధికారులు తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షపునీరు మళ్లించేందుకు కొనసాగుతున్న ఓపెన డ్రైన్ పనులను పరిశీలించామన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డిఈ కృష్ణవేణి, ఎఈ దివ్య, విద్యుత్ ఎఈ తిరుపతమ్మ, జలమండలి సూపర్‌వైజర్ నాయక్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-రైతులకు కాంగ్రెస్ నాయకుల సూచన

వరి కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చౌటకూరు, అక్టోబరు 28, ప్రభాతవార్త:
ధాన్యం పండించిన రైతులు మద్దతు ధరను అందుకునేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జోగిపేట డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, మాజీ ఎంపిపి అధ్యక్షులు భూంరెడ్డి సుభాష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నత్తి దశరథ్‌లు అన్నారు. మండల పరిధిలోని గంగోజిపేటలో ఏర్పాలుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరబెట్టిన వరిని కొనుగోలు కేంద్రానికి తరలించి మద్దతుధరను అందుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లోని వరి అమ్ముకోవాలని, మధ్యదళారులను నమ్ముకుని ఆర్థికంగా నష్టాలకు గురికావద్దన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భానూరి లక్ష్మయ్య, నాయకులు రాములు, కలాలి ఈశ్వర్‌గౌడ్, రామచంద్రారెడ్డి, మల్లికార్జున్ గౌడ్, రాజశేఖర్, పండరి, శ్రీనివాస్‌రెడ్డి, రామాగౌడ్, మౌలాన, బాలాగౌడ్, గొల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అష్టలక్ష్మీ మహాసుదర్శనయాగం

-154 జంటలతో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

నారాయణఖేడ్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
నారాయణఖేడ్‌లోని జంట గ్రామమైన మంగళ్‌పేట మా ఫంక్షన్‌హాలులో లలితవైభవం ట్రస్ట్ మూడవ వార్షికోత్సవం పురస్కరించుకొని ప్రముఖ జ్యోతిష్కుడు మలమంచి మోహన్‌జ్యోషి ఆధ్వర్యంలో మంగళవారం మహాసుదర్శనయాగం, అష్టలక్ష్మీయాగం, లలితాసహస్రనామాలతోపాటు 154 సామూహిక సత్యనారాయణవ్రతాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. అంతకుముందు అష్టలక్ష్మీ అమ్మవారిని వేలాదిభక్తులు నృత్యాలుచేస్తూ, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు మలమంచి మోహన్‌జ్యోషి మాట్లాడుతూ లోకకళ్యాణార్థం అమ్మవారి అనుగ్రహంతో, భక్తుల సహాయసహకారాలతో మూడు సంవత్సరాల నుంచి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇకముందు కూడా మీరు అనేక భక్తి కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు. పురోహితులు మనోజ్‌జ్యోషి, చంద్రశేఖర్, చిన్ని, మధుకర్‌పంతులు, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి, పార్లమెంటు సభ్యులు సురేష్‌శెట్కార్ సతీమణి ఉమాశెట్కార్, ఎమ్మెల్యే సతీమణి అనుపమరెడ్డి, యువజనకాంగ్రెస్ రాష్ట్రప్రధానకార్యదర్శి రాకేశ్‌శెట్కార్, అశేషభక్తులు, ట్రస్ట్ బాధ్యులు, లలితాంబిక సేవకులు పాల్గొన్నారు.

రోడ్డుపై వాహనాలు నిదానంగా తోలండి

-వాహనచోదకులకు ఎస్.కోటేశ్వరరావు

రోడ్డుపక్క బావివద్ద బారికేడ్లు ఏర్పాటుచేస్తున్న పోలీసులు

మనూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన మనూర్ మండలంలోని మైకోడ్ గ్రామాల మధ్య ఉన్న రోడ్డుపై వాహన చోదకులు తమ వాహనాలను నిదానంగా తోలాలని ఎస్ఐ కోటేశ్వరరావు సూచించారు. మనూర్ మైకోడ్ గ్రామాల మధ్య ఉన్న రోడ్డు పక్కలో ఓవైపువాగు, మరోవైపుబావి ఉండటంతో ఇటీవల ఓవాహనచోదకుడు బావిలో ప్రమాదవశాత్తూ పడి మృతిచెందిన విషయం పాఠకులకు విదితమే. ప్రమాదం చోటుచేసుకున్న మరుసటిరోజు పోలీసులు బావివద్ద బారికేడ్ ఏర్పాటుచేసిన విషయం పాఠకులకు విదితమే. ఒక బారికేడ్ ఏర్పాటుతో ప్రమాదాలు దూరంకావని గ్రహించిన పోలీసులు మంగళారం బావిచుట్టూ పక్కలో ముళ్లకంచెతో బారికేడ్‌ను ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఎస్ఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ వాహన చోదకులు తమ వాహనాలను నిదానంగా తోలాలని, జాగ్రతలు పాటిస్తూ అటుగా ప్రయాణించాలని మండల ప్రజలకు సూచించారు. భారీవాహనాలు ఈరోడ్డు గుండా కాకుండా పంచగామ మీదుగా రానాపూర్ నుంచి మైకోడ్‌కు చేరుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్‌ను ధరించాలని, కారుడ్రైవర్ సీటుబెల్టును పెట్టుకోవాలన్నారు. మద్యంసేవించి వాహనాలు తోలవద్దన్నారు.

స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్

పాఠశాలలో మూల్యాంకనం పరిశీలిస్తున్న ఎంఈఓ నాగారం శ్రీనివాస్

సిర్గాపూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ స్కూల్‌లో భాగంగా కల్హేర్ మండల పరిధిలోని ట్రైబల్ మినీ గురుకులం పాఠశాల, రాపర్తిలోని ఎంపియుపిఎస్, మహాదేవపల్లిలోని ఎంపిపిఎస్ పాఠశాలలను మంగళవారం మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ సందర్శించారు. ఈసందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలల్లో కొనసాగుతున్న పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాల నిర్వహణను ఆన్‌లైన్‌లో ఎంతమేర మూల్యాంకనం చేయడమైదని పరిశీలించారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, వాష్‌రూమ్స్, బడి తోట, త్రాగునీరు, తడిచెత్త, పొడిచెత్త నిర్వహణ, వర్షపునీరు ఇంకుటకు ఇంకుడు గుంత ఏర్పాటు, సోలార్‌పవర్ ఏర్పాటులాంటి అంశాను పరిశీలించి ఆన్‌లైన్‌లో సరిగ్గా ఉన్నాయా? లేవా? అని నిర్ధారణ చేశామన్నారు. పాఠశాలలో హరితహారం నిర్వహణ బాగుందన్నారు.

రసాయనశాస్త్రంలో శ్రీనివాసరెడ్డికి పిహెచ్‌డి

పటాన్‌చెరు, అక్టోబరు 28, ప్రభాతవార్త:
హైదరాబాదులోని గీతం స్కూల్‌ఆఫ్‌సైన్స్, రసాయనశాస్త్రవిభాగం పరిశోధక విద్యార్థి ఆర్.శ్రీనివాసరెడ్డి డాక్టరేట్‌కు అర్హత సాధించారు. రిలుజోల్, 2(4 అమినోఫెనిల్) బెంజోథియాజోల్, సీరం అల్బుమిన్, డిఎన్ఏల పరస్పర చర్యపై అధ్యయనంచేసి, సిద్ధాంతవ్యాసాన్ని సమర్పించారు. గీతం రసాయన శాస్త్రవిభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బిజయకేతన్‌సాహూ మంగళవారం ఈవిషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంతవ్యాసం పిహెచ్‌డి పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డిఎస్‌రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డివివిఎస్ఆర్ వర్మ, స్కూల్‌ఆఫ్‌సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు ఇతరవిభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు డాక్టర్ శ్రీనివాసరెడ్డిని అభినందించినట్టు పేర్కొన్నారు.

కొనుగోలుకేంద్రాల వద్ద వానకు కొట్టుకుపోయిన ధాన్యం

-తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
-ప్రభుత్వాన్ని వేడుకుంటున్న బాధిత అన్నదాతలు

వర్షానికి తడిచిన ధాన్యం దృశ్యం

చిలిపిచెడ్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
చిలిపిచెడ్ మండలంలో అన్నదాతలు ఆరుగాలం పడిన కష్టం అంతా వర్షార్పణం అయ్యింది. సోమవారంరాత్రి కురిసిన భారీవర్షానికి ధాన్యం రైతులు ఆగమయ్యారు. అరగంటలో నోటికాడికి వచ్చిన ముద్ద తడిసిపోయిందని తల్లడిల్లుతున్నారు. మండల కేంద్రమైన చిలిపిచెడ్‌తో పాటు శీలంపల్లి, సోమక్కపేట, ఫైజాబాద్, చండూర్, చిట్కూల్, బండపోతుగల్, అజ్జమర్రి, గంగారం, జగ్గంపేట గ్రామాల్లోని ఐకెపి, సహకారసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. తేమశాతం ఎక్కువగా ఉందని నిర్వాహకులు చెప్పడంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబెట్టారు. రాత్రికురిసిన కుండపోత వర్షంతో ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. ఆరబెట్టిన ధాన్యం వానవరదకు కొట్టుకుపోవడంతో కన్నీటి పర్యంతమవుతున్నారు. రైతులు ధాన్యం ఒక దగ్గరకు చేసేందుకు ఇబ్బందులు పడ్డారు. ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో ఆరపెట్టిన ధాన్యం కొట్టుకుపోవడానికి సరైన వసతులు లేకపోవడమేనని వాపోతున్నారు. కేంద్రాల్లో కొనుగోళ్లు జాప్యంవల్ల ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం తడిసిముద్దయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు కొనుగోళ్లను వేగవంతం చేయడంతోపాటు తడిసినధాన్యం కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

ఉద్యోగాలు కల్పించేదిశగా విద్యార్థులు ఎదగాలి

-జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్

ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

జోగిపేట, అక్టోబరు 28, ప్రభాతవార్త:
ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలని, భవిష్యత్తులో ఉద్యోగాలు తామే కల్పించాలనేదిశగా కృషిచేయాలని జోగిపేట ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ పి.రమేష్ అన్నారు. సోమవారం కళాశాలలో రాంప్ ఆధ్వర్యంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎంతసేపు ప్రభుత్వం ఉద్యోగం సంపాదించాలి లేదా మంచి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధించాలని కాకుండా తామే ఉద్యోగాలు కల్పించే దిశగా ఎదిగేందుకు తగిన కృషి చేయాలని సూచించారు. ఇందుకోసం ఎప్పటికపుడు పరిస్థితులకనుణంగా అవసరమైన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.పండరి, డిసిసిబ్యాంకు రిటైర్డ్ ఎంప్లాయి ఈశ్వరయ్య, ఎస్బీఐ ఫీల్డ్‌ఆఫీసర్ పవన్‌కుమార్, ఇడిసి మేనేజర్ లక్ష్మన్, కళాశాల సైన్స్ కోఆర్డినేటర్ సి.హెచ్.శ్రీకాంత్, వాణిజ్యవిభాగం లెక్చరర్ శ్రీప్రియ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం-తడిసిన ధాన్యం

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో వర్షానికి తడిసిన ధాన్యం

జోగిపేట, అక్టోబరు 28, ప్రభాతవార్త:
అరుగాలం శ్రమించే రైతన్నకు అనునిత్యం కష్టమే. తాము పండించిన పంట చేతికొచ్చి, దానిని అమ్ముకునేదాకా ఇబ్బందులు పడాల్సిన దుస్థితి. తాజాగా ఆదివారంరాత్రి కురిసిన అకాలవర్షానికి ఆరబెట్టిన వడ్లన్నీ తడిసి ముద్దయిన సంఘటన జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో చోటుచేసుకుంది. ఈ మార్కెట్‌లో ఇటీవలే వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అయితే తేమశాతం పదిహేడుకన్నా తక్కువ వస్తేగానీ వడ్లు తీసుకోవటంలేదు. అంతేకాకుండా పొల్లు, చెత్తలేకుండా తీసుకురావాలని వరి కొనుగోలుకేంద్రం అధికారులు సూచిస్తున్నారు. అందుకోసమని ధాన్యం కొనుగోలుకేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యాన్ని మార్కెట్ యార్డు ఆవరణలోనే రైతులు ఎండబోసుకున్నారు. కాగా ఆదివారంరాత్రి అనుకోకుండా కురిసిన భారీవర్షానికి వడ్లు పూర్తిగా తడిసిపోవటంతో కొంతమంది రైతుల వడ్లు ఆ వర్షపునీటి ప్రవాహంలో కొట్టుకుపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన ఎంబిఆర్ అధ్యక్షులు

తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ఎంబిఆర్ యువసేన అధ్యక్షులు

సిర్గాపూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:
మండల తహసీల్దార్‌గా సోమవారం కిరణ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఉపతహసీల్దార్ హేమంత్‌కుమార్ ఇంచార్జి తహసీల్దార్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. నల్గొండ జిల్లా నుంచి కిరణ్‌కుమార్‌ను సిర్గాపూర్‌కు బదిలీచేయగా కిరణ్‌కుమార్ సోమవారం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కిరణ్‌కుమార్‌ను ఎంబిఆర్ యువసేన అధ్యక్షులు కిరణ్‌రావుపాటిల్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యాదవరావు పాటిల్, బిఆర్ఎస్ యూత్‌పార్టీ అధ్యక్షులు నరసింహగౌడ్, వాసిమ్, రమేష్‌లు ఘనంగా సన్మానించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవిన్యూ సమస్యలను పరిష్కరిస్తానని మండలప్రజలకు హామిచేశారు.

బిహెచ్‌ఈఎల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే

కళాశాలలో ఫ్రెషర్స్ డే జరుపుకుంటున్న దృశ్యం

రామచంద్రాపురం, అక్టోబరు 28, ప్రభాతవార్త:
బిహెచ్‌ఈఎల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ద్వితీయ సంవత్సరంలో విద్యను అందుకుంటున్న విద్యార్థులు ప్రథమ సంవత్సరంలో విద్యను ఆర్జించేందుకు కళాశాలలో చేరినవారికి ఘనంగా స్వాగతంపలికారు. విద్యార్థులుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించగా విద్యార్థిని యం.చరిత చేసిన శాస్త్రీయనృత్యం సభికులకు ఆకట్టుకుంది. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా విద్యను అందుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఇంటర్ విద్య కీలకమన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్, కంప్యూటర్, ఇతర మాధ్యమాలకు దూరంగా ఉండాలన్నారు. అతినిద్ర, బద్ధకం, వాయిదాలు వేసుకోవడం, వ్యతిరేక ఆలోచనలు పూర్తిగా విడనాడాలన్నారు. కార్యక్రమంలో గుల్‌మహర్ పార్క్ అధ్యక్షులు ఖాసీం, బిహెచ్‌ఈఎల్ ఎజిఎం ప్రసాద్, ఎస్ఐ ప్రియదర్శిని, అమ్మా ఆదర్శ్ పాఠశాల చైర్మన్ స్వప్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్‌చెరు, అక్టోబరు 28, ప్రభాతవార్త:
నిరుపేదలకు ఆపత్కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన పలోత్ రఘు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేయగా, రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సాయం మంజూరు అయింది. ఈ మేరకు రఘు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసి అందజేశారు.